మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

మ్యాప్‌లో కంపెనీ పేరు.. నియామక పత్రంపై పేర్లు ఎప్పుడు?

2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో నిరుద్యోగ రేటు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో ఏపీ నాలుగో స్థానంలో ఉండగా, రెండో త్రైమాసికానికి రెండో స్థానానికి చేరిందని వైయస్సార్‌సీపీ పేర్కొంది. పెట్టుబడులపై ఇంత ప్రచారం చేస్తున్న ప్రభుత్వం ఉపాధిపై కూడా అంతే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. కృష్ణంపాలెంలో భూమి తీసుకున్న కంపెనీ ఎంతమందిని పనిలోకి తీసుకుంది? రామాయపట్నంలో ప్రోత్సాహకాలు పొందిన ప్రాజెక్టు ద్వారా ఎన్ని కుటుంబాలకు ఉపాధి దక్కింది? ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతకు కావాల్సిన జవాబులు ఇవే. లోకేశ్.. మ్యాప్‌లో పెట్టిన ప్రతి కంపెనీ పేరు పక్కన తొలి ఒప్పందం తేదీ, ఇప్పటివరకు వచ్చిన పెట్టుబడి, ఇచ్చిన ఉద్యోగాల సంఖ్య కూడా పెట్టాలని వైయస్సార్‌సీపీ డిమాండ్ చేసింది. అప్పుడు మీ ట్రాక్ రికార్డుకు మార్కులు ప్రజలే వేస్తారని స్పష్టీకరించింది.

Main Edition
23 Nov 2026 Page No. 2